

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూల బడ్జెట్ : సీఐటీయూ

మహబూబ్ నగర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అనుకూల బడ్జెట్ అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ ఆరోపించారు. బుధవారం బడ్జెట్‌ను నిరసిస్తూ తెలంగాణ చౌరస్తాలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, వ్యవసాయ కూలీ రైతాంగ వ్యతిరేక బడ్జెట్ అని కేంద్ర బిజెపి ప్రభుత్వం పునరాలోచన చేసి బడ్జెటును మార్చాలని వారు తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలిపారు .లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రకాంత్, కృష్ణయ్య ,నారాయణ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్ ,ఆది విష్ణువర్ధన్ రాములు రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 2 ఫిబ్రవరి 2023

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

నవతెలంగాణ -బాలానగర్



గ్రామంలో గల అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్డు పనులను జీసిసి చైర్మన్ వాల్యే నయక్ మనోజ్ఞ ప్రతాపరెడ్డి సర్పంచ్ యాదిరెడ్డి తదితరులు బుధవారం ప్రారంభించారు. అనంతరం గ్రామం లో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ త్వరితన పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన 1,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు

భరోసా ఇవ్వని బడ్జెట్

- సామాన్యులకు ఊరట నివ్వని కేంద్ర బడ్జెట్
- సంక్షేమాన్ని మరిచిన పాలకులు
- బీజేపీకి ఇదే చివరి పూర్తి స్థాయి బడ్జెట్



కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉమ్మడి జిల్లాకు ఏమాత్రం ఉపయోగం లేదు. ఇది పేదలు సామాన్యులకు ఏమాత్రం లాబం చేకూర్చే బడ్జెట్ కాదు.ముఖ్యంగా జిల్లా నుంచి వలసలు నిలపడానికి తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కెటాయింపులున్నాయి.ఇప్పటికే ఈ పథకం నిధులు లేక కూనరిల్లుతోంది.ప్రజారోగ్యంకు సంబంధించిన పరిశోధనలు చేయడానికి ప్రయివేటుకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇది మరీ దుర్భరం. ఇందులో పేదలకు ఎలా మేలు చేకూరుతుందో చెప్పడం లేదు. సువిశాలమైన వ్యవసాయ రంగానికి రూ. 20 లక్షల కోట్లు సరిపోతాయి. ముఖ్యంగా పేదలు చిరుద్యోగులకు బరోసా ఇవ్వని బడ్జెట్‌గా చరిత్రలో నిలిచిపోతుంది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పేదలకు ఒరగేదేమి లేదు : అర్థం రవి



కేంద్రం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదలకు వ్యతిరేక మైనది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాకు ఉపయోగ పడే నిధులేమి బడ్జెట్‌లో లేకపోవడం విచారకరం. పారిశ్రామిక కారిడార్‌లో బాగంగా పాలెంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంది. బడ్జెట్‌లో పరిశ్రమలకు నిధులు కెటా యించలేదు. కేంద్రీయ పాఠశాలల ఊసే లేదు. ఉపాది రంగంతో పాటు ఆశ,అంగన్‌వాడీల వేతనాలపై బడ్జెట్‌లో నిధుల్లేవు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే స్కీం వర్కర్ల పట్ల బడ్జెట్‌లో వివక్ష చూపారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగర్‌కర్నూల్

వేతన జీవులనువంచించిన కేంద్ర ప్రభుత్వం : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ - మహబూబ్ నగర్

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని స్వల్పంగా పెంచి మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట పేరుతో ప్రచారం చేసుకోవటం సమంజసం కాదని టీఎస్ యూటీఎఫ్ అభిప్రాయ పడినట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేలా బడ్జెట్



మనది వ్యవసాయ దేశం. నూటికి 85 శాతం మంది సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు. అతిపెద్ద రంగమైన వ్యవసాయం అభివృద్ధికి నిధులు ఏమాత్రం సరిపోవు. ప్రయవేటుకు అప్పజెప్పే ప్రయత్నం చేయడం సరికాదు. పరిశోధనలన్నీ ప్రభుత్వ పరిధిలోనే ఉండాలి. పత్తి సాగు ఎగుమతుల పట్ల బడ్జెట్‌లో ప్రకటన చేసి తర్వాత చేతులు దులుపు కుంటున్నారు.

శ్రీహరి, డీసీసీ అధ్యక్షులు, నారాయణపేట

ఉపాధికి ఉరేసిన కేంద్ర బడ్జెట్



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టిందని వ్యకాస జిల్లా కార్యదర్శి మోహన్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి అన్నారు. బుధవారం కేంద్ర బడ్జెట్ పై కోయిలకొండ మండల కేంద్రంలో బడ్జెట్ పతులను దహనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడూతు జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలియజేయండి.ఆర్భాటంగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ ఆహార సబ్సిడీ రైతులకు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీల పైన భారీ ఎత్తున కోత విధించడం గ్రామీణ ప్రాంత పేదల నోట్లో మట్టి కొట్టిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ అభిప్రాయపడుతున్నది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ గ్రామీణ ఉపాధి హామీకి గత బడ్జెట్లో 89 వేల కోట్ల రూపాయలను కేటాయించిన మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్లో 60 వేలకోట్ల రూపాయలను మాత్రమే కేటాయిం చిందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం నారాయణ గౌడ్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు కృష్ణయ్య, చంద్రశేఖర్ ,వెంకటేష్ అనిత, బాలయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇది కార్పోరేట్ల బడ్జెట్



కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పేదలకు నిరాశ మిగిల్చింది. పేదలను కొట్టి పెద్దలకు పంచేవిదంగా ఈ బడ్జెట్ ఉంది. దేశంలోని నిరూద్యోగులు, రైతులు, వ్యవసాయ కూలీలకు ఏమాత్రం ఉపశమనం కల్గించలేదు. ముఖ్యంగా మహిళలకు నిరాశ మిగిల్చింది. వ్యవసాయ రంగాన్ని కార్పోరేటు వైపు తీసుకెళ్లేవిదంగా ఈ బడ్జెట్ ఉంది. ఉపాది హామీ రంగాన్ని ప్రజల అవసరమైన విదంగా నిధుల కెటాంపులు లేవు. దేశంలో కోట్లాది పేదలు గూడు గుడ్డ లేని వారంటే వారికి ఇళ్ల నిర్మాణానికి అరకొర నిదులు కెటాయించారు. 79 వేల కోట్లు కెటాయిస్తే...అవి ఏమూలకు సరిపోవు. వెనకబడిన పాలమూరుకు ఈ బడ్జెట్‌లో ఏమాత్రం నిధులు కేటాయించలేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఊసే లేదు. బడ్జెట్‌లో నిధులు కెటాయించి నవోదయ పాఠశాలలను ప్రారంబించాలి. సికింద్రాబాద్ మహబూబ్‌నగర్ ఎంఎంటీఎస్ రైలు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి.

ఎ. రాములు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

ప్రజా వ్యతిరేక బడ్జెట్



కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. ఏ రంగానికి సరిపడా నిధులు కేటాయించలేదు. ముఖ్యంగా రైల్వే లైన్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది. అతిపెద్ద రంగమైన వ్యవసాయానికి అరకొర నిధులు కేటా యించారు. కార్పొరేట్ శక్తులకు స్వాగతం పలుకుతూ బడుగు బలహీన వర్గాలకు మొండి చేయి చూపింది. ముఖ్యంగా నిరుద్యోగులకు నిరాశ మిగిల్చింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడంతోపాటు ప్రాజెక్టు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలి.

జి మధుసూదన్ రెడ్డి
డీసీసీ అధ్యక్షులు మహబూబ్‌నగర్

పేదలకు బరోసా ఇవ్వని బడ్జెట్



ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్ ఏమాత్రం ఊరట ఇవ్వలేదు.ముఖ్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదాపై ఊసే లేదు. రైల్వే లైన్లు, కొత్త స్టేషన్లు, కేంద్రీయ విద్యాలయాలు, ఆర్ఆర్ఆర్ వంటి సదుపాయాల పట్ల నిదులు కెటాయించలేదు.

సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి,
ఐక్యత పౌండేషన్ చైర్మన్

'హన్వాడను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం '



హన్వాడ : హన్వాడ మండలాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసి తీర్చి దిద్దడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో 25 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్మును ప్రారంభించారు. 60 లక్షలతో నిర్మించిన కూరగాయల మార్కెటును ప్రారంభించారు. మన ఊరు మనబడి పథకం కింద నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గతంలో ప్రాథమిక పాఠశాలను సందర్శిస్తే బిల్డింగు కూలిపోయే స్థితిలో ఉన్నదన్నారు నేడు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా భవనాన్ని నిర్మించా మన్నారు. మండలంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించామని అన్నారు కంటి వెలుగు ద్వారా ఎంతోమంది వృద్ధులకు కంటిచూపు కనబడిన వారికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. మండలంలో రెండు బీసీ గురుకుల పాఠశాలలో నెలకొల్పామన్నారు. ఎస్సీ హాస్టలను తీసుకొచ్చి హన్వాడ లోనే ఏర్పాటు చేశామన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మూడా చైర్మన్ గంజి వెంకన్న ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ గౌడ్ కొండ లక్ష్మయ్య కొండ బాలయ్య జంబులయ్య పార్టీ నాయకులు ఎంపీడీవో ధనుంజయ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి : కలెక్టర్

మహబూబ్ నగర్ : ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రజలందరి సహకారంతో మహబూబ్ నగర్ జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ జి. రవి తెలిపారు. బుధవారం అయన మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ గతంలో తనకున్న అనుభవంతో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని, అందరి సహకారంతో జిల్లాను ముందుకు నడిపిస్తానని తెలిపారు..మహబూబ్ నగర్ లాంటి జిల్లాలో పనిచేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కే .చంద్రశేఖర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ జి. రవికి రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

' నిత్యం నీరందించే బాధ్యత మిషన్ భగీరథదే '

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో ప్రతి ఇంటికి నిత్యం మంచినీళ్లు అందించే బాధ్యత మిషన్ భగీరథ దేనని ఎస్సీ వెంకటరమణ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు మిషన్ భగీరథ ఈ.ఎన్.సి శ్రీ కృపకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎస్. ఈ, మిషన్ భగీరథ, శ్రీ కే వెంకట్ రమణ అధ్యక్షతన మిషన్ భగీరథ మహబూబ్‌నగర్ సర్కిల్ మహబూబ్, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలు ఇంజనీర్లకు బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి మహబూబ్‌నగర్ గ్రిడ్ ఈ.ఈ పి వెంకటరెడ్డి,నాగర్‌కర్నూల్ గ్రిడ్ ఈ.ఈ సుధాకర్ సింగ్, ఈ.ఈ శ్రీతేజ నారాయణ శ్రీనివాస్, షాద్‌నగర్ గ్రిడ్ ఈ.ఈ పద్మలత,నాగర్ కర్నూల్ ఈ. ఈ శ్రీ శ్రీధర్ రావు, మహబూబ్‌నగర్ ఈ.ఈ శ్రీ పుల్లారెడ్డి, నారాయణపేట ఈ.ఈ శ్రీ రంగారావు, ఈ.ఈ జయబాయి, మెగాసంస్థ పియం శ్రీ సుబ్రహ్మణ్యం, ఏజీఎం శ్రీ ప్రకాష్, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాల ఈఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

రెపు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

మహబూబ్ నగర్ : డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు ఇవ్వాలని ప్రజాసంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ రైతు సంఘం సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు రావాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజుకుమార్, అనురాధ పాల్గొన్నారు

చట్ట వ్యతిరేక పనులు చేస్తే చర్యలు : ఎస్పీ

జడ్చర్ల :జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టిన అక్రమంగా పేలుడు పదార్థాలుగాని మరి ఇతర వస్తువులు, నిల్వ ఉంచిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నరసింహ హెచ్చరించారు. బుధవారం జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అక్రమంగా జిలేటర్ సిక్స్ డొనేటర్స్ భద్రపరిచిన నిందితులను రిమాండ్ తరలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 31వ తేదీ జనవరి విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ లోకల్ పోలీసులు విజయ నగర్ కాలనీ సమీపంలో పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారని అన్నారు. ఈ పేలుడు పదార్థాలను మిద్దె రాజేష్ రూపాన్ని సోమయ్య మల్లెల రమేష్ ముగ్గురు వనపర్తి జిల్లా కొత్తకోట మండలానికి చెందిన గణేష్ అనే వ్యక్తి దగ్గర జిలిటన్ స్టిక్స్ డొనే టర్స్ కొనుగోలు చేసి విజయనగర్ కాలనీలో మం చాల బాలయ్య అనే వ్యక్తి గుడిసె లో అక్రమంగా భద్ర పరిచి నట్లు పేర్కొన్నారు. పేలుడు పదార్థాలను వీరు రాళ్లు పగలగొట్టేందుకు గుట్టలు చదును చేసేందుకు వాడు తున్నారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది అన్నారు. పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని సోమయ్య రమేష్‌లతో కలిసి అక్రమ వ్యాపారానికి తెరలేపాడని జడ్చర్ల సిఐ రమేష్ ఎస్ఐ లెనిన్ వెంకటేశ్వర్లు ఇతర సిబ్బందికి రివార్డులు అందజేయున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్ పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-గండీడ్



మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మరియు జక్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యా వ్యవస్థను బలోపేతం కోసం అమలు చేస్తున్న మన ఊరు-మన బడి కార్యక్రమాన్నిఎమ్మెల్యేమహేశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. పాఠశాలలో 12 రకాల సదుపా యాలను ఏర్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.3,497 కోట్లు వ్యయంతో 9,123 పాఠశాలను అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి విడత మనబస్తీ-మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. భవనాల మరమ్మతులు మరియు రంగులు, కిచెన్ షెడ్లు ఏర్పాటు, అదనపు తరగతి గదులు,కాంపౌండ్ వాల్స్, టాయిలెట్స్, గ్రీన్ బోర్డ్స్, ఫర్నిచర్, డిజిటల్ తరగతి గదులు, పరిశుభ్రమైన తాగునీరు, ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్స్, విద్యుత్ కోసం సోలార్ ప్యానల్స్,వంటివి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు వలన అధునాతన వసతుల ద్వారా బడి పిల్లల భవితకు బంగారు బాటలు వేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, వైసీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,తహసీల్దార్ జ్యోతి, ఎంపీఓ శంకర్ నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్ గ్రామ సర్పంచులు చంద్రకళ నగేష్,కాంతామణి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షుడు జిన్నారం గోపాల్ ,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్ అశోక్ గౌడ్,రామచంద్రారెడ్డి,జనార్ధన్ గౌడ్, శ్రీధర్ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

నవతెలంగాణ- రాజాపూర్



రంగారెడ్డి గూడ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుంటే డాక్టర్ లక్ష్మారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ లక్షా 50వేలు రూపాయలు మంజూరు చేయించారు. చెక్కు పంపిణిని సుశీల రమేష్ నాయక్ ,మోహన్ నాయక్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, శీను, రవి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు : ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహమ్మదాబాద్



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను మార్చడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని చిన్నయ్యపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం కోసం చేస్తున్న మన ఊరు-బడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఈ మన ఊరు మనబడి ద్వారా నిర్మించడం జరిగింది అని సూచించారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్సి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శత్రు నాయక్,తాసిల్దార్ ఆంజనేయులు, పీఎస్సీ వై చైర్మన్ లక్ష్మీనారాయణ,స్థానిక సర్పంచ్ మధులత,ఎంపిటిసి వెంకట్ రాములు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నాగరాజు,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి,నాయకులు పి వెంకట్రాంరెడ్డి,కిరణ్ కుమార్‌రెడ్డి,రాజేశ్వర్,కిష్టయ్య, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాతే వలసలు వాపస్ : మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అనేక రంగాలకు సీఎం కేసీఆర్ బతుకుదెరువుని ఇచ్చారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మోటార్ లైన్ లో ఇతర పార్టీలకు చెందిన వారు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటుకు ముందు పెద్ద ఎత్తున వలసలు వెళ్ళిన వారంతా తెలంగాణ ఏర్పడిన తర్వాత దశల వారీగా సొంత ఊర్లకు తిరిగి వస్తున్నారని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఇది నిదర్శనమన్నారు. మహబూబ్ నగర్, మోటార్ లైన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎం వెంకటేష్, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హిజీ బాబా, కోశాధికారి నర్సింహులు, కార్యనిర్వాక ప్రధాన కార్యదర్శి శేఖర్, సహా సుమారు 200 మంది వివిధ పార్టీల నుంచి అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజు, ప్రధాన కార్యదర్శి వినోద్, కౌన్సిలర్ రామ్ లక్ష్మణ్, పార్టీ నాయకులు సత్యం, సుధాకర్, శ్రీనివాసులు, రమేష్, నర్సింహులు రాములు, నూరుబాయి, బాలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో మరో ముందడుగు

- నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ మెడికల్ హబ్‌గా రూపుదిద్దుకొంటోందని, స్థానికంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు కావడం ఈ ప్రాంతానికి మరో ముందడుగు వంటిదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ జనరల్ దవాఖానాలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు... మహబూబ్ నగర్ కు రాష్ట్రంలోనే మొదటి మెడికల్ కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల కూడా మంజూరు చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే మూడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మంజూరు చేసిన ప్రభుత్వం, త్వరలో మరో రెండు కళాశాలల పనులు కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు అయ్యాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. త్వరలో ప్రభుత్వ ఫిజియోథెరపీ కళాశాలను కూడా ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు. నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలల సొంత భవనాలు కూడా త్వరలో నిర్మిస్తామని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు మహబూబ్ నగర్ జిల్లా హాస్పిటల్ లో పదిమంది వైద్యులు 20 మంది నర్సులు మాత్రమే ఉండేవారని... ఇప్పుడు సుమారు వందమందికి పైగా డాక్టర్లు 400 మందికి పైగా నర్సులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. 2014 ముందు అత్యవసర వైద్యం అవసరం అయితే హైదరాబాద్ వెళుతున్న క్రమంలో అప్పన్నపల్లి రైల్వే గేట్ పడటం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ప్రస్తుతం స్థానికంగానే అత్యధిక ఉచిత వైద్యం లభిస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జనరల్ దవాఖాన పేద రోగులకు ఎంతో భరోసానిస్తోందన్నారు. రాబోయే ఏడాది కాలంలో పాత కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషల్ హాస్పిటల్ పనులు ప్రారంభించి గుండె, కిడ్నీ సహా అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తామన్నారు. హైదరాబాద్ తర్వాత మహబూబ్ నగర్ అనే స్థాయిలో వైద్య సేవలు అందించడమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడమే తమ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు సేవలు అందించాలని చేతులెత్తి విజ్ఞప్తి చేశారు. చక్కని వైద్య సేవలు అందించిన వైద్యులు సిబ్బందికి తగిన గుర్తింపు కల్పిస్తామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మెడికల్ కళాశాల డైరెక్టర్ డా.రమేష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ స్వరాజ్యలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా.కృష్ణ,హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా జీవన్, వైద్యులు డా. రాధ, డా. శశికాంత్, కౌన్సిలర్లు షబ్బీర్, నీరజ విటల్ రెడ్డి, జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యానందించా : జిల్లా పరిషత్ చైర్ పర్సన్

- దేశానికే ఆదర్శం మన పాఠశాలలు
- ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో విద్యకు ప్రాధాన్యత ఏది? : ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ- మహబూగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని, బడి పిల్లల భవితకు బంగారు బాటలు వేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మన ఊరు-మన బడి, 'మన బస్తీ-మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శాంత కుమారి అన్నారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి విడతలో 26 లక్షల రూపాయలతో చేపట్టిన పనులు పూర్తయిన వెల్దండ యంఆర్సీ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శాంత కుమారి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, శాసన మండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన నూతన ఫర్నిచర్ ను వారు తిలకించారు. అనంతరం గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత మౌలిక వసతుల కల్పనలో దేశంలో మన రాష్ట్రం ముందంజల్లో ఉందన్నారు. విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్కారు స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆమె వెల్లడి ంచారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ఓ అరగంట మెడిటేషన్ తో పాటు క్రీడలను నిర్వహించాలన్నారు. తద్వారా విద్యార్థులకు మేధాశక్తిని పెంపొందుతుందన్నారు. ఒత్తిడి లేకుండా విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు యోగ ఒక మంచి సాధన అని ప్రతిరోజు విద్యార్థులకు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆమె కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంగౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రానున్న అసెంబ్లీ బడ్జెట్లో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ గోవింద్ రాజులు, ఆర్ అండ్ బి ఈఈ భాస్కర్, మండల విద్యాధికారి శంకర్ నాయక్, సెక్టోరియల్ అధికారి బరపటి వెంకటయ్య, గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సత్యం, రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సురేందర్ రెడ్డి, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఆత్మకూర్ : కలెక్టర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సమస్యలపై ధర్నా నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షుడు పీ అరుణ్‌కుమార్, సహాయ కార్యదర్శి సీ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రంగురంగుల భవనాలు కట్టే భవన నిర్మాణ కార్మికులను సక్రమంగా సంక్షేమ పథకాలు అందడం లేదని, ప్రభుత్వం మేస్త్రీలు, కూలీలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వనపర్తి జిల్లా ఏర్పడి ఆరు సంవత్సరాలు దాటిన లేబర్ ఆఫీస్‌లో సరిపడే అధికారులు లేకపోవడంతో పనులు జరగడం లేదని వాపోయారు. గత సంవత్సరం నుంచి రెగ్యులర్ లేబర్ అధికారి ఏఎల్‌ఓ వచ్చిన దరఖాస్తులను మాత్రమే మంజూరు చేయడంలో జాప్యం చేస్తున్నాడని అన్నారు. జిల్లాలో దాదాపు 1500గా సహజ మరణం, డెలివరీ పెళ్లికానుకల దరఖాస్తులు పెండింగ్లో పెట్టారన్నారు. గత రెండేళ్లుగా దరఖాస్తు చేసుకున్న వారికి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నట్లు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుపతి, జిలాని ,శ్రీను , నాగరాజు, బుచ్చన్న ,రమేష్, సత్యనారాయణ అయ్యప్ప, అంజి , నాగేష్ ,టీ వెంకటన్న, సురేష్ పాల్గొన్నారు.

వనపర్తి కలెక్టర్‌గా తేజస్‌నంద్‌లాల్ పవార్



వనపర్తి : వనపర్తి కలెక్టర్‌గా తేజస్‌నంద్‌లాల్ పవార్ బుధవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆయనకు స్వాగతం పలికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు ప్రజా ప్రతి నిధులు సహాయ,సహకారాలు అందించాలని వనపర్తి జిల్లా పాలనాధికారి అన్నారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

- దగడపల్లి పాఠశాలలో సైన్స్‌ఫేయిర్
- విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ - చిన్నంబావి

శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. బుధవారం మండలంలోని దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ కేసిరెడ్డి వెంకట్రమణమ్మ చిన్నారెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, శ్రామిక వికాస కేంద్ర స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లక్ష్మణరావు ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం కోసం ఏర్పాటు చేసిన మండల స్థాయి సైన్స్‌ఫేయిర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.మొదటి బహుమతిగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత





పాఠశాల అయ్యవారిపల్లి, పెద్దగడ పాఠశాలకు, ద్వితీయ బహుమతి కేజీబీవీ పాఠశాలకు, తృతీయ బహుమతి దగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు సంయుక్తంగా గెలుచుకున్నాయి.కార్యక్రమంలో సర్పంచ్ సువర్ణ కురుమయ్య, ఉప సర్పంచ్ గంగాధర్, అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ రామస్వామి కొప్పునూరు హై స్కూల్ చైర్మన్ నరసింహ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కెం గోవింద్, శ్రామిక వికాస కేంద్రం ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపాలు, మండల కోఆర్డినేటర్ మీసాల మహేష్, ఎస్ వి కే సిబ్బంది హైమావతి, సుమతి, బాలకృష్ణ, ప్రవీణ్ గౌడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టాలి

- సీపీఎం జిల్లా కమిటీ పిలుపు

నవతెలంగాణ - వనపర్తి



తిరోగమన కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ 45,03,097 కోట్లతో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపె ట్టారన్నారు. భారతదేశంలో దరిద్రం లేకుండా చేస్తామని, పేదలు లేని భారతాన్ని ఏర్పాటు చేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందన్నారు. ఘనంగా ప్రకటించు దరిద్ర నిర్మూలనకు ఉపయోగ పడే పథకాలతో పాటు ఉత్పత్తి రంగానికి దోహదపడే కేటాయింపులు చేయాలని సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకానికి 2022-23 లో రూ.89,400 కోట్లు కేటాయించారని, 2023-24 రూ.60,000 వేల కోట్లు పరిమితం చేశారన్నారు. ఆహార సబ్సిడీ సంవత్సరానికి 50 శాతం తగ్గించారన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఊసే లేదన్నారు. 85 శాతం ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని, బడ్జెట్ కార్పొరేట్లకు సంపన్నులకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ఉందన్నారు. బడ్జెట్ను రివైజ్ చేయాలని సీపీఎం డిమాండ్ చేస్తూ అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో గ్రామాలలో నిరసన వ్యక్తం చేయాలని ఎండీ జబ్బార్ నాయకులు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

54 మందికి కంటి చికిత్స పూర్తి



నవతెలంగాణ - వనపర్తి

గత నెలలో రేడియంట్ స్కూల్ పెద్దగూడెం శివారులో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి వచ్చిన వారిలో 54 మందికి కాటరాక్ట్ కంటి చికిత్స చేయించినట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గద్దె భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాక వివిధ గ్రామాలకు చెందిన మిగతా 172 మందికి ఉచిత కంటి అద్దాలను తిరుమలయ్య గుట్ట దగ్గరున్న రేడియంట్ స్కూల్ లో ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక రూరల్ ఎస్సై చంద్రమోహన్ రావు చేతుల మీదుగా అందించినట్లు తెలిపారు. పరవస్తు క్రియేటివ్ వ్యవస్థాపకులు పీ.మధుకర్‌స్వామి రాచకొండ క్రైమ డీసీపీ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కౌసల్య ప్రిన్సిపల్ షణ్ముఖి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తకోట విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ - కొత్తకోట

హైదరాబాద్ బిర్లా మందిర్ భాస్కర ఆడిటోరియంలో ధూమ్ డాన్స్ స్టూడియో నిర్వహించిన డాన్స్ అవార్డు కాంపిటీషన్‌లో కొత్తకోటకు చెందిన రాక్ స్టార్స్ డాన్స్ ఫ్లోర్ బన్నీ మాస్టర్ సబ్ జూనియర్ స్టూడెంట్స్ పాల్గొని ఉత్తమ డాన్సర్లుగా ఎంపికైనట్లు మాస్టర్ బన్నీ తెలిపారు. సబ్ జూనియర్ కేటగిరిలో ఉత్తమ డాన్సర్లుగా ప్రతిభచాటి అవార్డులు మెడలు సాధించినట్లు తెలిపారు. అలాగే బన్నీ మాస్టర్‌కి ఉత్తమ డాన్స్ మాస్టర్‌గా అవార్డును తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ స్పీకర్ మధుసూద నాచారి, అలాగే రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆడియో ఇంజనీర్ సాజిదా చే తుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఉత్తమ డాన్సర్లుగా ఎంపికైన విద్యార్థులను మాస్టర్ అభినందించారు.

పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ - వీపనగండ్ల

మండలంలోని సంగినేనిపల్లి, వీపనగండ్ల ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న మన ఊరు మనబడి పనులను ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ , ఎంపీడీవో కథలప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మిగిలిపోయిన పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి , అమ్మ సర్పంచ్ నరసింహారెడ్డి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలేశ్వరయ్య, రాజేష్, స్వప్న, విద్యా కమిటీ చైర్మన్ రామచంద్రయ్య బీఆర్ఎస్ నాయకులు ఎత్తం బాలస్వామి, సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు, హిందీ బోధనలు బంద్

కందనూలు : రాష్ట్ర పండిత జేఏసీ పిలుపుమేరకు బుధవారం నుంచి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో గ్రేడ్ 2 గా పనిచేస్తున్న భాషా పండితులు , తెలుగు, హిందీ, ఉర్దూ బోధనలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జేఏసీ జిల్లా నాయకులు విజయ్ కుమార్, శ్రీనివాసులు, శేఖర్‌బాబు తెలిపారు.ఈ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయు లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు భాషా పండితులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా భాషా పండితులు ప్రమోషన్లు లేక పదవీ విరమణ పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో 2005లో ఉమ్మడి సర్వీస్ రూల్స్ సుప్రీంకోర్టులో ఉన్నప్పుడు నాటి ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. అదే మాదిరిగా ప్రస్తుతం ఇప్పుడు కూడా ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా భాషా పండితులకు పోస్టులు అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ, ఉర్దూ బోధన నిలిపివేస్తున్నట్లు వారు ప్రకటించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఉన్నత పాఠశాలలో భాషా పండితులచే వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

13న హైవే దిగ్బంధం : మందకృష్ణ

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

ఈ నెల 13న హైదరాబాద్-విజయవాడ హైవే దిగ్బంధం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్‌జీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి మద్దతు తెలి పారని,రెండుసార్లు అధికారంలోకి వచ్చాక కూడా దీనిపై ఎలాంటి చర్యలు తీసుకో వడంతో హైదరాబాద్ విజయవాడ హైవే రోడ్డు దిగ్బంధం చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రభు త్వం అనాథల హక్కుల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ప్రాంతంలోని అన్ని నియోజ కవర్గాలలో ఈ నెల 15నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ ప్రభు త్వం ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణపై తమ పూర్తి మద్దతు ఉంటు ందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, బండారు దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి



సమక్షంలో తెలిపారని ప్రభుత్వాం ఏర్పడ్డాక ఇప్పటివరకు ఎస్సీ వర్గీకరణ చేయడంలో అలసత్వం ఎందుకని ప్రశ్నించారు. 1994లో ఎమ్మార్పీఎస్ ఉద్యమంమొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 29 సంవత్సరాలు గడుస్తున్నా హామీలకే పరిమిత మైందని కార్యాచరణలో అమలు కావడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్, కార్తీక్ , చెన్నకేశవులు, గంధం లక్ష్మయ్య , మంద నరసింహ, చందా పూర్ రాములు, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకురాలు సువార్తమ్మ, జగదీష్ ,పురుషోత్తం , గట్టు స్వామి , మీసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దలకు విందు చేసేవిధంగా బడ్జెట్

- జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ - కొత్తకోట

ఈ ఆర్థిక సంవత్సరం కోసం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదలు, రైతులను కొల్లగొట్టి పెద్దవాళ్లకు విందు చేయించిన ఉందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజల నుంచి వారి శ్రమ ఫలాలను కొల్లగొట్టి కార్పొరేట్లుకు కొమ్ముకాస్తు దోపిడీ, దొరల సేవ కోసం ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టరని దుయ్యబట్టారు. రైతులు, పేదలకు ఈ బడ్జెట్ సంతృప్తికరంగా లేదని విమర్శించారు. మోడీ ఎన్నికల సమయంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీ బడ్జెట్‌లో ఏదీ లేదని రైతులను నాశనం చేయడానికి ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టారని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతు పంటలకు ఎం.ఎస్.పీ. ఎందుకు ప్రవేశ పెట్టాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వ్యవసాయ దిగుబడులకు మద్దతు ధర ప్రకటన చేయలేని ప్రభుత్వం సిగ్గుచేటన్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ కూలీలకు, కౌలు దారులను ఆదుకునే విదంగా లేదని మండిపడ్డారు. మార్కెట్ లో ప్రతి వస్తువు పెరిగి పోతున్న ధరలను అదుపు చేయకుండా ఎరువులు, పురుగు మందులు, పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రిచలేని ప్రభుత్వంగా మారిందన్నారు. ఈ బడ్జెట్ సామాన్యులకు విషం ఎక్కించి పైన తీపి పూతలను పూసినట్లు బడ్జెట్ ఉందని జోస్యం చెప్పారు.

మార్కెట్ల ఏర్పాటును విరమించుకోవాలి



నవ తెలంగాణ - వీపనగండ్ల

మటన్ మార్కెట్ల ఏర్పాటును విరమించుకోవాలని ఆరెకటికల సంఘం మండల అధ్యక్షుడు హెచ్ శివాజీ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులవృత్తిని నమ్ముకొని మాంసం విక్రయిస్తూ జీవనాన్ని గడుపుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం మటన్ మార్కెట్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ఆరెకటిక కుటుంబాలను వీధిపాలు చేయడమేనని అన్నారు. ప్రభుత్వం ఆరెకటికలకే లైసెన్సులు ఇచ్చి మటన్ మార్కెట్లను ఏర్పాటు చేయించాలని కోరారు. ఆరెకటిక కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్. బాలాజీ, శీను, హెచ్ శ్రీనివాసులు , లక్ష్మోజి బాలకృష్ణ , శంకర్ పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ - పెబ్బేరు

మండలంలోని రంగాపురంలో చింతల వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన,నవ గ్రహావిగ్రహాలు, బొడ్రాళ్ల ప్రతిష్ఠాపన కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 4గంటలకు గర్తపూజ తదనంతరం 4-30గంటల నుంచి 5-10 వరకు ధనుర్లగ్న శుభపుష్కరాంషమున, మహాయంత్రం స్థాపన, బొడ్రాళ్ల ప్రతిష్ఠ, ద్వారాలపాలక, నవగ్రహ, గణపతి, గరుడ, బలిపీఠ, నాగ, గండాదీపా, కార్యక్రమాలు నిర్వహించారు.కుంభ నివేదనం, పూర్ణా హుతి కార్యక్రమాలను వేదపండితుల మంత్రో చ్ఛారణ మధ్యమేళతాళాలతో బొడ్రాళ్లను గ్రామ పురవీ ధుల లో ఊరేగిస్తూ ప్రతిష్టాపన చేశారు. కార్యక్ర మంలో భక్తులు విరివిగా పాల్గొని కార్యక్ర మాన్ని జయప్రదం చేశారు. ఆలయ ప్రాంగణం గోవిందా నామస్మరణతో మారుమోగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, టీ. రాంచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వాసుదేవారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, పులెందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మాధవరెడ్డి, రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పెద్దింటి చంద్రయ్య, హనుమన్న, చిన్నోడు, బాపన్ పల్లి రమేష్, కురుమన్న, గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా ఎల్లమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ- మరికల్

మండలంలోని ఎల్లిగండ్ల, మరికల్ గ్రామాలలో బుధవారం ఎల్లమ్మ బండారు ఉత్సవా లను ఉమ్మడి గోత్రాల, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజారి పోర్ల పెద్ద రాములు దండు సాయప్పలు మాట్లాడుతూ 5 సంవత్సరాలకు ఒకసారి ఆనవాయితీగా పసుపు బండారుతో నిర్వహి స్తున్నామని తెలిపారు. అమ్మవారికి పసుపు బండా రుతలపై చల్లుకోవడం ఆచారాన్ని పాటిస్తు న్నామని అన్నారు. మా వృత్తి గొర్రెల కాప రుల వ్యవసాయ పనులు సల్లంగా చూడాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాఘ వేందర్ , గోడు లక్ష్మయ్య, రాములు, దండు పెద్ద నరసప్ప, జె మల్లయ్య , దండు ఎల్లప్ప , మాదారి కురువఉమ్మడి గోత్రాల యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటివేలుగు

నవతెలంగాణ - కందనూలు

జనవరి, 18న ప్రారంభమైన రెండవ విడత కంటివేలుగు కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్విర్యంగా కొనసాగుతుందని ప్రభుత్వాస్పత్రి వైద్యులు తెలిపారు. బుధవారం వరకు జిల్లాలో మొత్తం 66893 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో 10,822 మందిని గుర్తించి ఎప్పటికప్పుడు అద్దాలు ఇచ్చామన్నారు. దూరపు చూపు సమస్య ఉన్నవారు 7657 గుర్తించామన్నారు. ఇందులో 4841 మందికి దూరపు చూపు కంటి అద్దాలకు ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్ పంపించామని తెలిపారు.

ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ - ధన్వాడ

మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామంలో శివ స్వాములు గ్రామస్తుల సహకారంతో బుధవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

షీ టీంతో మహిళలకు భరోసా : అడిషనల్ ఎస్పీ

కందనూలు: షీ టీం తో మహిళలకు భరోసా కల్పిస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ సూచించారు. జిల్లాలో షీ టీం బృందాలు ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల, కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థి, విద్యార్థినులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, క్యూఆర్ కోడ్, షీ టీం లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వేధింపులకు గురవుతున్న మహిళలు, విద్యార్థినులు, షీ టీమ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలు నిర్భయంగా ముం దుకు వచ్చి వేధింపుల నుంచి బయట పడాలని సూచించారు. ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని పేర్కొన్నారు. షీ టీం వాట్సాప్ నంబర్ 7901099466/ 8712657676లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత



నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు పదో తరగతి విద్యార్థినులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ వీజేఆర్ ఫౌండేషన్ వాలంటీర్లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ వీజెఆర్ ఫౌండేషన్ నుంచి గతంలో అందించిన స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులకు చక్కటి ఫలితాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. ఈ సారి ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటంజగనాథరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పద్మజ, జమున ,జ్యోతి ,లలిత, ఫౌజియా ,స్వాతి ,మానస, మెలోడీ ,ఇందిరా దేవి, సురేఖ, వరలక్ష్మి ,రాజేశ్వరి, లలితమ్మ అలివేలమ్మ ,పీఈటీ సుగుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామాగ్రీ అందజేత

అచ్చంపేట రూరల్ : మిత్రమండలి1985 ఎస్ఎస్‌సీ బ్యాచ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనోల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పదో తరగతి గణిత బోధనా శాస్త్ర సామాగ్రి అందజేశారు. బుధవారం ప్రధానోపాధ్యాయుడు సోమాని అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మిత్ర మండలి అధ్యక్షుడు బండికారి బాలాజీ, తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గణిత సామాగ్రి విజయ దీపిక పుస్తకం ప్రాధాన్యతను వివరించారు. పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో పది జీపీఏ సాధించుటకు మెలకువలు చెప్పారు. మండికారి బాలాజీ విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అవగాహన కల్పిస్తూ పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమాని మిత్రమండలి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ ంలో పాఠశాల ఉపాధ్యా యులు రమేష్, పాండు , శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

మటన్ మార్కెట్‌ల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్

కందనూలు : సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17న ప్రభుత్వ మటన్ సెంటర్లు ప్రారంభిస్తామనే నిర్ణయాన్ని విరమించుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కులవృత్తి వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోగా వారి వృత్తినే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని వారి కుటుంబాలను రోడ్డుపడేసేలా చేసే ఆలోచన దుర్మార్గం అని ఈ ఆలోచనను విరమించుకోవాలని పేర్కొన్నారు. లేని యెడల ఆరెకటిక సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే ఆరెకటిక వృత్తి హైదరాబాద్ నగరంలో వీధికొక్క డిమార్ట్ షాపులు ఓపెన్ చేసి ఆ షాపులలో మటన్ విక్రయాలు కొనసాగిస్తూ నగరంలో ఉండేటువంటి ఆరెకటిక వృత్తి పూర్తిగా ధ్వంసం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అజిత్ ఆల్బమ్ డిజైన్ షాపును ప్రారంభం

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని అజిత్ ఆల్బమ్ డిజైన్ షాపును ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎస్ శేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు మోహన్,వెంకటేష్, నరసింహ,బాలు,సహదేవ్,వీరేష్, ఏబీవీపీ నరసింహ తదిరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ధరణి, విరాసతులను త్వరగా పూర్తి చేయాలి

• కొల్లాపూర్ ఆర్డీవో హనుమాన్ నాయక్



నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని కొల్లాపూర్ ఆర్డీవో బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పెండింగ్లో ఉన్న ధరణి, విరాసత్, హ్యాండింగ్‌కు సంబంధించిన వివరాలను అడిగితెలుసుకొని, వీటిని తొందరగా పూర్తిచేయాలని కొల్లాపూర్ ఆర్డీవో హనుమాన్ నాయక్ తహసిల్దార్ శ్రీనివాసులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణి, విరాసత్, హ్యాండింగుకు సంబంధించిన మొత్తం 600 ఫైళ్లు పెండింగ్లో ఉన్నట్లు ఆయన తెలిపారు. పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ ఓల్డ్ పర్సన్ మునావర్, డిప్యూటీ తాసిల్దార్ విష్ణువర్ధన్ రావు, ఆర్ఐ శివన్న గౌడ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

• కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీపీ కొమ్ము మధు



నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య కేంద్రాన్ని బుధవారం ఎంపీపీ కొమ్ము మధు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో 18సంవత్సరాలు నిండిన వారికి విధిగా కంటి పరీక్షలు చేయాలని వైద్య సిబ్బందిని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, వయోజనులందరినీ కంటిపరీక్షలు చేసుకొనుటకు అవగాహన కల్పించి, శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆర్ రమేష్, టౌన్ అధ్యక్షుడు సత్యం, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన కటికే పెద్ద జాంగిర్ కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నా స్థానిక మాజీ సర్పంచ్ మల్లికార్జుననాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండలానికి చెందిన ఫాతిమాబేగం బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్నా మండల రైతు సమితి అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు సురేష్, రిజ్వాన్, సత్యం, ఇర్ఫాన్, అంజి తదితరులు ఉన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ -వంగూరు

రైతుల సమస్యలు పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ముందంజలో ఉంటుందని సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జాజాలలో ఏర్పాటుచేసిన సింగిల్ విండో మినీ కార్యాలయ ప్రహరీ నిర్మాణానికి ఎంపీ రాములు నిధుల ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో ప్రహరీ నిర్మాణకోసం విండో చైర్మన్ సురేందర్ రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ బాలస్వామి, సీఈవో విష్ణుమూర్తి, టీఆర్ఎస్ నాయకులు జానీ, పాషా తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో బుధవారం ఆర్ఎంపీ, పీఎంపీలు నూతన క్యాలెండర్‌ను ఎస్సై నరేందర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌రావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్ ఎంపీ, పీఎంపీ డాక్టర్లు ఎల్లప్పుడు గ్రామాల్లో ఉంటూ పేదలకు, వృద్ధులకు తక్షణ వైద్య సేవలు అందిస్తుండడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మరియు మండల అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, సలహాదారుడు ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వతాలు, ప్రచార కార్యదర్శి రమేష్, నాగేష్, జగపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఉంటాం

• ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

నవతెలంగాణ- వెల్దండ

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదివేకు ఐక్యత ఫౌండేషన్ ఎల్లవేళలా ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేస్తామని ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజశేఖర్, ఉపాధ్యాయుల సునీత, రాఘవేందర్, గ్రామస్తులు నెంట రాజు, సుకుజీవన్ రెడ్డి, జయంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, యాదగిరి, జిలానీ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేందర్ రెడ్డి

అర్హులందరికీ రూ.3 లక్షలు ఇవ్వాలి: సీపీఎం

నవతెలంగాణ -కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇంటి స్థలం ఉన్న అర్హులందరికీ రూ. 3 లక్షలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీ కాలనీలో లబ్ధిదారులకు దరఖాస్తు పెట్టి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ నెల ప్రవేశపెట్టే బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి అర్హులందరికీ రూ. 3 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రాలలో డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించారని వాటిని త్వరితగతిన పూర్తి చేసి పంపిణీ చేయాలన్నారు. డబల్ బెడ్‌రూమ్ ఇండ్లనిర్మాణం పేరుతో ఇంటి స్థలాలు ఇచ్చే జీవోను రద్దు చేశారని దానిని పునరుద్ధరించి ఇంటిస్థలం లేని పేదవారికి ఇంటిస్థలాలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్‌శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి కే గీత, జిల్లా కెవిపిఎస్ అధ్యక్షుడు కాశన్న, సీఐటీయూ జిల్లా కో-శాధికారి అశోక్, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఈశ్వరమ్మ, నరసింహ పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా





• ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన రామాలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు బుధవారం ముగిశాయి. శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ గణేశ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రతిష్ట విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మనసంస్కృతిని కాపాడుకోవా లన్నారు. గత ప్రభుత్వాలు దేవాలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయన్నారు. పురాతన ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వ కృషి మరువలేని దని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ఉన్నచోట రామాలయం ఉండాలని ఇదే విషయమై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని నిర్మాణానికి అవసరమే నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. అభివృద్ధి విషయంలో అందరం కలిసి కంకణ బద్ధులమై ముందుకు వెళదామన్నారు. ఎంత భక్తిశ్రద్ధలతో భక్తులు ఆంజనేయ నామస్మరణ స్మరించారు ప్రతిష్ట సమయంలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీ ఆంజనేయం ఎంత భక్తిశ్రద్ధలతో జై ఆంజనేయం జైశ్రీరామ్ నినాదాలతో ఓరెత్తించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాందేవ్ రెడ్డి, సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, ఎంపీటీసీ లీలావతి, కమిటీ చైర్మన్ దాచేపల్లి వేణుగోపాల్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్య..



నవ తెలంగాణ- వెల్దండ

మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు -మన బడి నిధులు రూ. 7 లక్షలతో చేపట్టిన నూతన వాటర్ ట్యాంకును, పాఠశాల మౌలిక వసతు లను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశా లలకు దీటుగా మార్చాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మనఊరు - మన బడి కార్యక్రమాన్ని గత సంవత్సరం ప్రారంభించారని అన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, ఎంఈఓ శంకర్‌నాయక్, తాసిల్దార్ చంద్రశేఖర్, సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి ,ఎంపీడీవో మోహన్‌లాల్, మండల రెడ్డి సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, సర్పంచులు అంజయ్య, రామ కృష్ణ, ఉప సర్పంచ్ లు నరసింహ ముదిరాజ్, పాండునాయక్, నాయకులు రాజశేఖర్ ,సురేందర్ రెడ్డి, జంగిలి యాదగిరి, ఎండీ అలీ, రవినాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్డులలో సమస్యలు లేకుండా చేద్దాం

నవతెలంగాణ- కొల్లాపూర్

మీకోసం ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా తిరుగుతున్న ఎమ్మెల్యేతో పట్టణ ప్రజలు మీరు వచ్చాకే పట్టణంలో అభివృద్ధి మెరుగుపడుతుందని కాలనీవాసులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని ప్రశంసించారు. బుధవారం ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా మీకోసం మీ ఎమ్మెల్యే కార్యక్ర మంలో భాగంగా మున్సిపాలిటీ ఒకటోవార్డు 9వ వార్డులలో పర్యటించిన ఎమ్మెల్యే వార్డులలో విద్యుత్ సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత విద్యుత్ అధికారులను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని కాలనీలో డ్రైనేజీ సీసీరోడ్లు లేవని వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వారు నూతనంగా సీసీరోడ్లు సైడ్ డ్రైనేజీలు మంజూరు చేస్తాన ని హామీ ఇచ్చారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిదిలోని తొమ్మిదవ వార్డ్ నిరుపేద కుటుంబానికి చెందిన సబియా అమ్మాయి పెళ్లికి బుధవారం రూ. 30వేలు అర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రకటించారు. నిరుపేదలైన తమ అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయంకోసం తొమ్మిదోవార్డు బీఆర్ఎస్ నాయకులను సబియా సంప్రదించగా వారు ఆమె విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లడంతో తన అనుచరుల ద్వారా రూ. 30 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆర్థిక సాయాన్ని పట్టణ బీఆర్ఎస్ నాయ కులు గోపాల మల్లయ్య, ఫాయజ్ ఖాన్, అహ్మద్ ఘోరీ, సాబేర్ బుధవారం పెళ్లికూతురు తల్లి సబియా బేగంకు అందజేశారు. ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధులు, సంబధిత అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు.



చిత్రపటాలతో గ్రామ వనరుల ప్రదర్శన

నవతెలంగాణ -బిజినేపల్లి

గ్రామ వనరులు, రైతుల సాగు ప్రాధాన్యత, నేల స్వభావం, ప్రభుత్వ పథకాలపై విద్యార్థినులు ఏర్పాటు చేసిన చిత్రపటాల ప్రదర్శన ద్వారా వివరించారు. మండలంలోని ఖానాపూర్‌లో రాజేంద్రనగర్‌కు చెందిన ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని సామాజిక విజ్ఞాన కళాశాలకు చెందిన రావేప్ విద్యార్థినులు బుధవారం నిర్వహించిన ప్రదర్శనలో వివిధ అంశాలను ప్రదర్శించారు. గ్రామ భౌగోళికం, రైతులు వేసిన పంటలు, చీడపీడలు తదితర అంశాలను చిత్రప టాల ద్వారా ప్రదర్శించి గ్రామస్తులకు వివరించారు. గ్రామ పటం ద్వారా గ్రామ భౌగోళిక అంశాలను వివరించారు. గ్రామ వనరుల ద్వారా గ్రామంలోని చెరువులు, కుంటలు, రైతులు సాగు చేసిన పంటలను వివరించారు. నేలల స్వభావాన్ని మాత్రిక పటం ద్వారా గ్రామంలో రైతుల ప్రాధాన్యత, ఏఏ పంటలు ఎక్కువగా సాగు చేశారో వివరించారు. గ్రామంలో పాఠశాలలు, వాటర్ ట్యాంకులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, దూరాలను తెలియజేశారు. పాలెం కేవీకేకు చెందిన కేవీకే న్యూట్రిషన్ శాస్త్రవేత్త డాక్టర్ అఫీఫా జహన్, రావేఫ్ విద్యార్థినులు రూపొందించిన అంశాలను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సితార, ఎంపీటీసీ దారెడ్డి రఘుమారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జిల్లెల నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అతినారపు తిరుపతయ్య, కావలి వెంకటయ్య, నారాయణ, సింహారెడ్డి, కే. రాములు, చంద్రయ్య, రావేఫ్ విద్యార్థినిలు మౌనిక, శివాని, రామాంజలి, రమాదేవి, అనూష, రుచిత, సాయి ప్రసన్న, భూమిక, శిరీష తదితరులు పాల్గొన్నారు.



సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం..

• తాసిల్దార్ చంద్ర శేఖర్

నవ తెలంగాణ- వెల్దండ

సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపతి రెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని బ్రహ్మగిరి ఆలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 జర్నలిస్ట్ యూనియన్ ఉమ్మడిజిల్లా ద్వితీయ మహాసభల గోడ పత్రికలను వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజ అభివృద్ధి కోసం జర్నలిస్టులు చేస్తున్న కృషి వర్ణించలేనిదని వారు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమ, కేసీఆర్ ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తుందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి అన్నారు. ఈ నెల 5న నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ లో నిర్వహించే జిల్లా మహాసభలకు జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే143 యూని యన్ జిల్లా నాయకులు నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జంగయ్య, ఉప సర్పంచ్ నరసింహ ముదిరాజ్, రెడ్డి సేవాసమితి మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కెళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమీర్ బాబా, కృష్ణ ముదిరాజ్, జర్నలిస్టులు పురుషోత్తం రెడ్డి, కర్ణాకర్ గౌడ్, తంబాలు యాదవ్, మల్లేష్ ముదిరాజ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఆదర్శంగా నిలవాలి

• ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధుపథకం కింద ఎంపికైన లబ్ధిదారులు నిర్దేశిత లక్ష్యాలకు చేరుకొని లబ్ధిదారులకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన పి స్వామికి దళితబంధు కింద మంజూరైన శ్రీ వెంకటసాయి ట్రేడర్స్ సిమెంట్, స్టీల్ షాప్‌ను బుధవారం ఎమ్మెల్యే రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లబ్ధిదారులు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న యూనిట్లను ఏర్పాటు చేసుకుని వాటిని విజయవంతంగా నిర్వహిస్తూ లాభాలు సాధించినప్పుడే దళితబంధు పథకం లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ పథకం దేశంలో మరెక్కడా లేదని తెలంగాణ ప్రభుత్వంలో ఉందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమకుటుంబ ఆర్థిక స్థితిగతులు బాగుచేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్, పీఎసీఎస్ వైస్ చైర్మన్ రాందేవ్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఇబ్రహీం, నాయకులు జైపాల్‌రెడ్డి, రాములు, రమాకాంత్, మోహనచారి, రమేష్, కృష్ణయ్య, శేఖర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు పెంచే ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నాం

• సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాలనరసింహ

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టి బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, బీజేపీ పాలిత రాష్ట్రాలు, ఎన్నికలు జగరబోయే రాష్ట్రాల కోసం ప్రవేశపె ట్టి బడ్జెట్గానే ఉందని, ఈ బడ్జెట్ వల్ల పేద, మధ్యతరగతి వర్గాలకు ఎలాంటి ఉపయోగం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల్ నరసింహ పేర్కొన్నారు. కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టి 2023-24 బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ బడ్జెట్ అంశాల్లో నిరుద్యోగులు, రైతాంగ సంక్షేమానికి సంబంధించిన అంశాలను పొందుపర్చకపోవడం సరైందికాదన్నారు. దాన్యం కోనుగోలు ప్రోత్సాహాన్ని తగ్గించి, క్రాఫ్ ఇన్సూరెన్సుకు కోత పెట్టడం తోపాటు మార్కెట్లో రైతుల ఉత్పత్తులకు బడ్జెట్లో కోతలు పెట్టి రైతాంగానికి అన్యాయం చేశారని, ఉపాధిహామీ పథకంలో భారీ కోత పెట్టి పేదలకు అన్యాయం చేశారన్నారు. నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే అంశాన్ని పొందుపర్చకుండా యువతను నిరాశపర్చారని, నాగర్‌కర్నూలు జిల్లా ప్రజల చిరకాల కోరిక జడ్చర్ల, మాచర్ల, రైల్వే లైను నంద్యాల జడ్చర్ల రైల్వే లైన్లకు మొండిచేయి చూపడం దారుణ మన్నారు. జీఎస్టీలో రాష్ట్రాలకు రావాల్సిన వాటాల పెంపుదలకు సంబందించి ప్రస్తావన లేకపోవడం దుర్మార్గమైం దన్నారు. ప్రభుత్వరంగాన్ని కాపాడటానికి ఎలాంటి చర్యలు లేవని, మొత్తం గా ఈ బడ్జెట్ పేదలను కొట్టి ఆదాని, అంబానీల వంటి కార్పొరేట్ దిగ్గజాలకు పంపిచపెట్టే విదంగా రూపొందించారని, ఈ బడ్జెట్ వల్ల అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందనిపేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అహంకార ధోరణి మానుకోవాలి



నవతెలంగాణ- వంగూరు

మండలంలో కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకుల హత్యాయత్నం సరికాదని జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండలంలోని ఉల్పరలో భూమి తగాదలతో కాంగ్రెస్ నాయకుడు కృష్ణయ్యభార్యరేణమ్మ అనే మహిళపై బీఆర్ఎస్ నాయకులు గొడ్డలితో హత్యాయత్నానికి ప్రయత్నించడం సరికాదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి హత్యాయత్నాలు జరుగుతున్నావంటే టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరితమేనని అర్థమవుతుందని వారు అన్నారు. మండలంలోని ఉల్పర గ్రామానికి చెందిన మహిళరైతు తలకు బలమైన గాయం కావడంతో కల్వకుర్తిలోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నా విషయం తెలుసుకుని ఆస్పత్రికి వెళ్లి మహిళను పరామర్శించి వెంటనే ఈ ఘటనపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండిత్‌రావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ -కందనూలు

ప్రభుత్వ వైద్యరంగంలో పనిచేస్తున్న శానిటేషన్,సెక్యూరిటీ, సేవలు వెలకట్టలేనివని అందుకే ప్రభుత్వం కార్మికులకు అండగా నిలబడుతూ కార్మికుల వెతలు తీర్చేందుకు భారీ స్థాయిలో వేతనాలు పెంచిందని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ అన్నారు. బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) క్యాలెండర్‌ను ప్రిన్సిపల్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ.. కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా తక్షణమే తీర్చడానికి వైద్యశాఖ అధికారులుగా ఎల్లప్పుడూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, కార్మికులు సాయమ్మ, శ్వేత, చంద్రకళ, రేణుక, వరలక్ష్మి, రామేశ్వరమ్మ, రాణి, అన్నపూర్ణ, మహేష్ చంద్రశేఖర్ శరత్ పాల్గొన్నారు.

నాటు సారాఅమ్మిన మహిళకు రూ. 50వేలు జరిమానా

అచ్చంపేట : ప్రభుత్వం నిషేధించిన నాటు సారను విక్రయిస్తూ పట్టుబడిన మహిళకు అచ్చంపేట అబ్కారి పోలిసులు రూ. 50 వేలు జరిమానా విధించారు. ఎక్సైజ్ ఎస్ఐ బాలరాజు తెలిపిన వరాల ప్రకారం.. మండల పరిధిలోని నక్కెర్లపెంటకు చెందిన ముడావత్ మత్రి గతంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడింది. తాసిల్దార్ కృష్ణయ్య ఎదుట 50వేల పూచితో బైండొవర్ చేశారు. మళ్లీ మంగళవారం నాటు సారా అమ్మతు పట్టుబడింది. దీంతో రూ.50 వేలు జరిమానా విధించారు.

సామాన్య ప్రజలకు నిరాశే..

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి



నవతెలంగాణ -ధరూర్

ఉపశమనం ఉంటుందని ఆశించిన సామాన్య ప్రజలకు నిరాశే మిగిలిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి అన్నారు. బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ భారీ ఉపశమనం కలిగిస్తుందని ఆశించిన సామాన్య ప్రజలకు నిరాశే మిగిలిందని ఆయన అన్నారు. కేవలం పెట్టుబడిదారులను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన బడ్జెట్ మాత్రమేనని ఇది పేదలకు ఎలాంటి ప్రయో జనం చేకూర్చలేదన్నారు. ధరల భారంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గుతాయని ఆశించారని కానీ బడ్జెట్‌లో ధరల తగ్గింపునకు ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదని ఉన్నారు. పెట్రోల్ డీజిల్ పై పన్ను తగ్గించేందుకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.

పింఛన్ల అవకతవకలపై విచారణ చేయించాలి



నవ తెలంగాణ -మరికల్

పింఛన్ల వకతవకలపై తెలంగాణ ప్రభుత్వం విచారణ చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ కార్యకర్తల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో పింఛన్లకోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వృద్ధులకు వికలాంగులకు నేటికీ పింఛన్ అందలేదన్నారు. అర్హులైన పింఛన్లు దరఖాస్తుకోసం చేసుకున్న వారికి సకాలంలో పింఛన్లు అందేవిధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణకురుమూర్తి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

పశువుల గర్భకోష నివారణకు ప్రత్యేక చర్యలు

• జిల్లా పశువైద్యాధికారి పి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ- ఉండవల్లి

పశువుల గర్భకోశ నివారణ కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్సలు అందజేస్తున్నట్లు జిల్లా పశువద్యాధికారి పి వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని పుల్లూరులో గర్భకోశవ్యాధి పశు ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. పశువులు సంపద పెంపొందించేందుకు ఈ క్యాంపులు ఎంతో తోడ్పడతాయని వారన్నారు. శిబిరంలో పశువులలో గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. పశువు సంపద కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి కే శిరీష, మానవపాడు మండల వైద్యాధికారి పి సతీష్, మాస్మన్న, శివ, హుస్సేన్, భాష, జూనియర్ అసిస్టెంట్ భీమయ్య, గోపాలమిత్రలోకేష్‌రెడ్డి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి



నవతెలంగాణ -ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని బుధవారం పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతిపాల్గొని వధూవరులకు అక్షింతలు వేసి వధూవరులకు పెళ్లి కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

• జిల్లా పశు వైద్య , పశు సంవర్ధక అధికారి రమేష్,

నవ తెలంగాణ - కందనూలు

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలని జిల్లా పశు వైద్య , పశు సంవర్ధక అధికారి రమేష్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణం లో ఏర్పాటు చేసిన పునరుత్పత్తి శిబిరాన్ని ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పాడి పశువులలో పునరుత్పత్తి సక్రమంగా ఉన్నట్లయితే ఈతల మధ్య కాలం తగ్గి తద్వార పశువుల జీవిత కాలంలో ఎక్కువ పాల దిగుబడి , ఎక్కువ దూడలని పొందవచ్చుని అన్నారు. దీని ద్వారా పాడి పరిశ్రమ రైతులకు లాభసాటిగా ఉంటుందని పేర్కొన్నారు. పుష్టికరమైన పశు గ్రాసాల ను మేపినట్లైతే పశువులు ఆరోగ్యంగా ఉండి సరైన సమయంలో ఎదకు వచ్చి చూలు కడతాయి ,ఆరోగ్య వంతమైన దూడకు జన్మ నిస్తాయి, గర్భకోశ సమస్యలు రావు.పశువులు ఆరోగ్యంగా ఉండాలంటే పుష్టికరమైన పశుగ్రాసం తో పాటు మిశ్రమ దాన, ఖనిజ లవణాలు అందించాలన్నారు. ఉచిత పశు వైద్య శిబిరంలో ఎదకు రాని పశువులు, గర్భ కోశ వ్యాధులు , ఇతర వ్యాధులు ఉన్న 150 పశువులకు చికిత్సలు చేశారు. ఈ శిబిరాలు జిల్లా వ్యాప్తంగా 200 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం నుంచి సంవత్సరానికి రెండుసార్లు గాలికుంటు టీకాలు, గొంతువాపు , జబ్బ వాపు టీకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు అందరూ ఈ సదవకాసాన్ని వినియోగించు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో 72 అడ దూడలకు టీకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా జగదీశ్వరి , డా రాజేష్ కుమార్, ప్రణీత, సిబ్బంది నరసింహ, జంగయ్య, రైతులు పాల్గొన్నారు.

అర్హులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ -ధరూర్

అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఇండ్లస్థలాల పట్టాలలిచ్చినవారికీ ఇప్పుడు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అలాగే ఈ నెల 3న తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం ఉంటుందని, అరువైన ప్రతిఒక్కరూ తాసిల్దార్ కార్యాలయం వద్దకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీపీ నరసింహ, సీఐటీయూ నాయకులు రామకృష్ణ, గజేంద్ర, స్వామి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మద, సంధ్య, లక్ష్మి పాల్గొన్నారు.



కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

నవ తెలంగాణ- అలంపూర్

2023 కెవిపిఎస్ డైరీ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మనోరమ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కెవిపిఎస్ సంఘం సమాజంలో మార్పుకోసం అలుపెరుగని పోరాటం చేస్తోం దన్నారు. దళితులు విద్య ద్వారా, ఆర్థికంగా ఎదగితే కుల అసమానతలు తగ్గు తాయన్నారు. డైరీలో చట్టాల గురించి క్లుప్తంగా విషాదీకరించారని వీటిని సమా జంలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.రాజు, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కె.వెంకటస్వామి, టౌన్ కార్య దర్శి అయ్యప్ప, బిఆర్ఎస్ టౌన్ కార్యదర్శి వెంక్టమయ్య శెట్టి, విశ్రాంత అధ్యాప కుడు అబ్దుల్ హక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. నరసింహ, గ్రామ ప్రజలు వెంకటస్వామి, మౌలాలి, నాగన్న, దేవరాజు, దానేలు పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న స్థానిక మున్సిపల్ చైర్మన్ మనోరమ

మనఊరు - మనబడి కార్యక్రమం ప్రారంభం



ఇటిక్యాలలో..

నవ తెలంగాణ -ఇటిక్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య వసతులను కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడులో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధిహామీ పథకం, మనఊరు -మనబడి నిధుల నుంచి నూతనంగా నిర్మించిన పాఠశాల పనులను ఎమ్మెల్యే అబ్రహం, జెడ్పీ చైర్ పర్సన్ కే. సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మొదలుపెట్టిన మనఊరు -మనబడి ద్వారా ప్రభుత్వం జిల్లాలో 160 పాఠశాలను మొదటి విడతగా ఎంపికచేసి, ఉపాధిహామీ పథకం ద్వారా టాయిలెట్లు, వంటగదులుతోపాటు తదితర పనులను పూర్తిచేసిందన్నారు. విద్యాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులందరూ పాటుపడాలని, అప్పుడే గ్రామాలు సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తుందన్నారు. ప్రభుత్వం మనఊరు -మనబడి కార్యక్రమం చేపట్టి జిల్లాలోని వివిధ పాఠశాలలకు అన్ని సదుపాయాలు కల్పించిందని, ఇది చారిత్రాత్మక గట్టమని వారన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిందుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా రాజశ్రీ గార్లపాడులో మనఊరు -మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిం దని, విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలకు వెళ్లి క్రమశిక్షణ చదువు కోవాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా రాజశ్రీ గార్లపాడు గ్రా మానికి రూ. 7.660 లక్షలు మంజూరు చేసి అన్ని వసతులు పాఠశాలకు సమకూ ర్చినట్లు వారు తెలిపారు. ఉపాధ్యాయులు బాధ్యతగా పాఠశాలకు హాజరై విద్యాబో ధన చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సిరాజు ద్దీన్, పంచాయతీరాజ్ ఎస్సీ శివకుమార్, ఎంఈవో రాజు, పంచాయతీరాజ్ డీఈ సలాం, స్థానిక సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ మల్లేష్, విద్యా కమిటీ చైర్మన్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయులు ఖరేందర్‌నాథ్, పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు, విద్యార్థులుపాల్గొన్నారు.

నవతెలంగాణ-ధరూర్

ప్రభుత్వం కల్పించిన వసతి సదుపాయాలతో విద్యార్థులు విద్యలో చక్కగా రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని జెడ్పీచైర్‌పర్సన్ సరిత అన్నారు. బుధవారం మండలంలోని మనఊరు- మనబడి కార్యక్రమం కింద ఏర్పాటు చేయబడిన యూపీఎస్ పాఠశాలను కలెక్టర్‌వల్లూరు క్రాంతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలను బడికి పంపాలని పనులకు పంపొద్దన్నారు. మనఊరు-మనబడి కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని జిల్లాలోని పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుందన్నారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. జిల్లాలో మనఊరు- మనబడి కింద 161 పాఠశాలలను గుర్తించి టాయిలెట్లు, డైనింగ్‌హాల్, కాంపౌండ్ వాల్, అదనపుగదులతోపాటు గ్రీన్‌బోర్డులు నిర్మించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారంతో పిల్లలు పాఠశాలకు వచ్చేలా గ్రామస్తులు చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మనఊరు- మనబడి కింద ఏర్పాటుచేసిన వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడ్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ సరోజమ్మ, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, డీఈవో సిరాజుద్దీన్, ఎంఈవోసురేష్,హెడ్మాస్టర్ పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ పావని నరసింహులు, ఎస్ఎంసీ చైర్మన్ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్పీ



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నెలలో మొదటి బుధవారం సైబర్ నేరాలపై ప్రజలకు, స్కూల్, కళాశాలలో విద్యార్థులకు, కాలనీలలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరగాలు చూపే మోసపూరిత ఆశలు మీకు గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతున్నాయని ఇలా చెప్పే మోసపూరిత మాటలు నమ్మకూడదని తెలిపారు. ఎవరైనా యాప్ ఇన్స్టాల్ చేయమని చెప్పినా అవి చేయకూడదని సూచించారు. ఎవరైనా మిమ్మల్ని మెసేజ్ ఫోన్ కాల్స్ ద్వారా మీకు బ్యాంక్ వివరాలు అడిగితే వాళ్లు సైబర్ నేరగాలని గుర్తించాలని బ్యాంకు వారు ఏ కస్టమర్ కేర్ సంస్థ వారైనా మీ బ్యాంకు వివరాలు ఓటీపీని అడగరని గుర్తించుకోవాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే 1930కి కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

నర్సరీ పనుల పరిశీలన



నవ తెలంగాణ- ఉండవెల్లి

నర్సరీలోనూ జర్మనేషన్ లేకపోతే కఠిన చర్యలు తప్పవని మానవపాడు మండల అభివృద్ధి అధికారి రమణ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చంద్రశేఖర్‌నగర్ సందర్శించి అక్కడ నర్సరీలో చేపడుతున్న పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు నిత్యం పర్యవేక్షణ చేయాలని నర్సరీలోని మొక్కలు వందశాతం జర్మినేషన్ జరిగే విధంగా చూడాలని వారు తెలిపారు. హరితహారంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి: ఐఎఫ్‌టీయూ



నారాయణపేట టౌన్‌లో..

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

భవన నిర్మాణ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా పింఛన్ సౌర్యం కల్పించి రూ. 6వేలు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ కిరణ్ అన్నారు. తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు బి నర్సింహా అధ్యక్షతవహించగా ముఖ్యవక్తగా తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిరణ్, తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, చెన్నపట్నం, కనకరాయుడు, చిన్నబాలు, సాయిలు, క్రిష్టసాగర్ హాజరై మాట్లాడారు.. భవన నిర్మాణ కార్మికవర్గానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని కనబరుస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ఈ ప్రపంచాన్ని సుందరమైన ప్రపంచంగా తీర్చిదిద్దుతున్న కార్మికుల బతుకులు మాత్రం చీకట్లో మగ్గుతుందన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పనిదినాలు తగ్గిపోతున్నాయన్నారు. 60 సంవత్సరాలు నిండిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డు ఏమీ పనికి రాకుండా పోతుందన్నారు. గుర్తింపుకార్డు ఉన్న ప్రతి కార్మికుడికి 60 సంవత్సరాల నిండిన తర్వాత పింఛన్ సౌకర్యం కల్పించి రూ.3వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్ ప్రజాపంథా), రాష్ట్ర అధ్యక్షుడు కాశీనాథ్, జిల్లా అధ్యక్షులు సాయి, అంజి అరుణోదయ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి నర్సింహా, అంజన్న, కావాలి బాలప్ప, ఆంజనేయులు, తిప్పయ్య, సంజీవ, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ధరూర్

కార్మికుడికి సహజ మరణానికి ఒక లక్ష 30 వేల నుండి 5 లక్షలు పెంచాలని ప్రమాద మరణానికి రూ. 6 లక్షల నుండి 10 లక్షలు పెంచాలి ఐ ఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సి, హన్మంతు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చింతరేవులకృష్ణ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న లేబర్ కార్డుల క్లెయిమ్స్ మ్యారేజ్ గిఫ్ట్ అలాగే సహజ మరణం క్లెయిమ్స్‌లో వెంటనే మంజూరు చేయాలని బుధవారం ఏవో యాదగిరికి వినతిపత్రం అందజేశారు. అలాగే లేబర్ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్ అబ్రహంకి వినతి పత్రం అందజేశారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరీష్, భవన నిర్మాణ జిల్లా సహయ కార్యదర్శి కోళ్ల అంజి, ప్రేమరాజు, శేషన్న, అశోక్, నిఖిల్, కర్జకర్, తిమ్మప్ప, నాగరాజు, శేషన్న నర్సింహులు, ఏసన్న, పార్వతమ్మ, జ్యోతి, బసమ్మ ధనుంజయ, నాగరాజు, శ్రీను, భాస్కర్, బలరాం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



ధరూర్‌లో...

సాగునీరు అందించేందుకు కృషి చేయాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

రాబోయే అసెంబ్లీ సమావేశాలలో జిల్లా ఎమ్మెల్యేలు జీవో 69 అమలు చేసి నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడి జిల్లా రైతులకు సాగునీరు అందించే విధంగా కృషి చేయాలని జిల్లా జల సాధన సమితి కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. పాలమూరు - రంగారెడ్డి ద్వారా చివరి ఆయకట్టు నీరుఅందుతుందని, పేటకు సాగునీరు వచ్చే అవకాశం లేదన్నారు. ప్రస్తుతం కొల్లాపూర్, గద్వాలలో చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇవ్వాలని రైతులు, ప్రజా ప్రతినిధులు ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీళ్లు వరద జలాలు భవిష్యత్‌లో ఈ ప్రాజెక్ట్ పూర్తయిన చివరి ఆయకట్టు అయిన పేట జిల్లాకు సాగునీరు ఇవ్వాలని ఉద్యమాలు చేయాల్సి వస్తుందన్నారు. 69 జీవో ద్వారానే రైతులకు సాగునీరు ఇవ్వాలని అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వానికి తెలియచేయాలని కోరారు.

ఉపాధి హామీ పథకం నిర్వీర్యం

• వ్యా.కా.స జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు

నవ తెలంగాణ- అలంపూర్

ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల సందర్భంగా బడ్జెట్ కేటాయింపుల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకనికి 60 శాతం నిధులు కోత పెట్టిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల పరిధిలో పేద ప్రజలు సవత్సరం పొడవునా అర్ధకలితో బాధపడు తున్నారని వారికి దేశ వ్యాప్తంగా ఉపాధి కల్పించాలని కమ్యూనిస్టులు యూపిఏ 2 ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో ఉపాది హామీ పథకం తీసుకు రావడం జరిగిందన్నారు. ఇప్పటి బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని దీంతో ప్రపంచ వ్యాప్తంగా భారత దేశం ఆకలి రేసియోలో 107 స్థానానికి పడిపోయిందన్నారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్లకు పెద్ద ఎత్తున రాయితీలు ప్రకటిస్తూ దేశ ప్రజలపై అధిక ధరలు పెంచి పెను భారాలు మోపుతోందని ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో ప్రజలకు అన్యాయం చేస్తూ ఇప్పుడు పూర్తిగా ఉపాది హామీ పథకం లేకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం మొదటి వరుసలో వుందని విమర్శించారు. రాబోయే కాలములో ప్రజలను ఐక్యం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఎండకడతమని హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

నవతెలంగాణ- కందనూలు

కేంద్ర ప్రభుత్వం 2023 24 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ బడ్జెట్ వల్ల నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంతానికి వెనుకబడిన పాలమూరు జిల్లాకు ఏమాత్రం ఉపయోగం లేదని ఆయన అన్నారు గత సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2.87.194 లక్షల కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం ఈసారి ఆ బడ్జెట్ ను1.75 వేల కోట్లకు తగ్గించిందని దీని మూలంగా వెనుకబడిన నాగర్ కర్నూల్ జిల్లాకు రైల్వే లైన్ కలగానే మిగిలిందని అన్నారు 75 సంవత్సరాల స్వాతంత్ర అనంతరం కూడా వెనుకబడిన నాగర్ కర్నూల్ జిల్లాలో రైల్వే లైన్ కోసం ప్రతిపాదన పంపిన ప్రతిపాదనలు ప్రతిపాదనగానే మిగిలిపోయాయని అన్నారు గతంలో రైల్వే లైన్ కోసం రైల్వే లైన్ ప్రతిపాదన సిద్ధం చేయడానికి 98 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే ఆ అంచనా ఇప్పుడు 1500 కోట్లకు చేరిందని అన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కు జాతీయ హోదా ఇవ్వడంలో ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో వాటిని సాధించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై పార్లమెంటులో ఎంపీలు చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు కందికొండ గీత జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు నాయకులు పొదిల రామయ్య అంతటి కాశన్న వెంకటేశు తారా సింగ్ లక్ష్మయ్య పాల్గొన్నారు.





హామీలు నెరవేర్చాలి

• నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండలాధ్యక్షుడు గోవిందు

నవతలంగణ - ధరూర్

ఎన్నికల సమయంలో ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలో ప్రత్యేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నెట్టెం పాడు గోవిందు అన్నారు. బుధవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ఏకగ్రీవ మైన పంచాయతీకి ఇచ్చిన హామీ లను నెరవేర్చకుండా వాటిని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే మండలంలోని ఏకగ్రీ వమైన ధ్యాగదొడ్డి, నాగర్‌దొడ్డి, కోతులగిద్ద, పార్చర్ల, బూరెడ్డిపల్లి, ఓబులోనిపల్లి, మన్నాపురం పంచాయతీకి వివిధ మౌళిక సదుపాయాలు మరియు ప్రధాన రోడ్లు అభివృద్ధి పనులు చేస్తామని ఇచ్చిన మాటను నిలబె ట్టుకోకుండా గ్రామా ల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయ కులు పరుషరాముడు, మండల ఉపా ధ్యక్షుడు ఆంజనేయులు మండల నాయ కులు కె.జగదీష్, కృష్ణ, దరెప్ప, చిన్న నర్సింహులు, చిన్న సవారన్న, నర్సిం హులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.